# ఏపీపీఎస్సీ గ్రూప్ 3 మెయిన్స్

## పంచాయతీ సెక్రటరీ మోడల్ పేపర్

### పేపర్ 2 : గ్రామీణాభివృద్ధి

**సమయం: 2 గంటల 30 నిమిషాలు** **గరిష్ఠ మార్కులు: 150**

**1.** ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ వ్యవస్థను కింది ఏ ముఖ్యమంత్రి కాలంలో ప్రవేశపెట్టారు?

1) ఎన్.టి.రామారావు 2) నీలం సంజీవరెడ్డి

3) పి.వి.నరసింహారావు 4) కాసు బ్రహ్మానందరెడ్డి

**2.** రాజ్యాంగ సవరణ – 73, 74 చట్టాల ప్రకారం రాష్ట్ర ఎన్నికల సంఘం వేటికి ఎన్నికలు నిర్వహిస్తుంది?

1) పార్లమెంటు 2) శాసనసభ

3) సహకార సంఘాలు 4) పంచాయతీ, మునిసిపాలిటీలు

**3.** స్థానిక స్వపరిపాలన, పంచాయతీలకు సంబంధించిన 73వ రాజ్యాంగ సవరణ చట్టం వర్తించని రాష్ట్రాలను గుర్తించండి.

1) జమ్మూకశ్మీర్ 2) మేఘాలయ 3) మిజోరం, నాగాలాండ్ 4) అన్నీ

**4.** పంచాయతీరాజ్ వ్యవస్థలకు సంబంధించిన 73వ రాజ్యాంగ సవరణ చట్టం ఎప్పటి నుంచి అమల్లోకి వచ్చింది?

1) 1992, నవంబరు 27 2) 1993, ఏప్రిల్ 24 3) 1994, మార్చి 16 4) 1995, జూన్ 2

**5.** ప్రాచీన కాలంలో గ్రామ పరిపాలనకు సంబంధించి 'గ్రామిక, గ్రామ కూట'లాంటి అధికారుల గురించి ప్రస్తావించినవారు ఎవరు?

1) కౌటిల్యుడు 2) మెగస్తనీస్ 3) అగస్త్యుడు 4) చాంద్‌బర్దాయ్

**6.** మన రాష్ట్రంలో 'జిల్లా స్థాయి – బ్లాక్ స్థాయి – గ్రామ స్థాయి' డివిజన్ ఎప్పటివరకు అమల్లో ఉండేది?

1) 1952 2) 1959 3) 1986 4) 1994

**7.** ఆంధ్రప్రదేశ్‌లో జిల్లా పరిషత్ – పంచాయతీ సమితి – గ్రామ పంచాయతీ వర్గీకరణ ఎప్పటివరకు అమల్లో ఉంది?

1) 1952 2) 1959 3) 1985 4) 1994

**8.** జిల్లా పరిషత్, జిల్లా ప్రజా పరిషత్‌గా మన రాష్ట్రంలో ఎప్పటి నుంచి అమల్లోకి వచ్చింది?

1) 1986 2) 1985 3) 1984 4) 1983

**9.** మండల వ్యవస్థను ప్రవేశపెట్టిన ముఖ్యమంత్రి?

1) జలగం వెంగళరావు 2) ఎన్.టి.రామారావు

3) నీలం సంజీవరెడ్డి 4) నారా చంద్రబాబు నాయుడు

**10.** పంచాయతీ సమితులను రద్దు చేసి వాటి స్థానంలో మండల ప్రజా పరిషత్ వ్యవస్థను ఎప్పటి నుంచి అమల్లోకి తీసుకొచ్చారు?

1) 1994 2) 1990 3) 1986 4) 1984

**11.** ప్రస్తుతం అమల్లో ఉన్న పంచాయతీరాజ్ చట్టం ఎప్పటి నుంచి అమల్లో ఉంది?

1) 1994 2) 1990 3) 1986 4) 1984

**12.** బల్వంత్‌రాయ్ మెహతా ప్రతిపాదించిన మూడంచెల పంచాయతీ వ్యవస్థను ఆంధ్రప్రదేశ్ ఎప్పటి నుంచి అమలుచేస్తోంది?

1) 1985 2) 1969 3) 1979 4) 1959

**13.** దేశంలో పంచాయతీరాజ్ వ్యవస్థను అమలుచేసిన రాష్ట్రాల్లో ఆంధ్రప్రదేశ్ది ఎన్నో స్థానం?

1) 1 2) 2 3) 3 4) 6

**14.** మన రాష్ట్రంలో మండల పరిషత్‌గా పిలిచే వ్యవస్థను తమిళనాడులో ఏమని పిలుస్తారు?

1) పంచాయతీసంఘ్ 2) జనసంఘ్ 3) కొట్టాయం 4) జనపద పంచాయతీ

**15.** మండల పరిషత్ వ్యవస్థను మధ్యప్రదేశ్‌లో ఏమని పిలుస్తారు?

1) పంచాయతీ సంఘ్ 2) జనసంఘ్

3) కొట్టాయం 4) జనపద పంచాయతీ

**16.** ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ వ్యవస్థలో జిల్లా స్థాయిలో అత్యున్నతమైన వ్యవస్థను గుర్తించండి.

1) జిల్లా పరిషత్ 2) మండల పరిషత్ 3) పంచాయతీ 4) ఏదీకాదు

**17.** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని జిల్లా పరిషత్‌ల సంఖ్య?

1) 22 2) 10 3) 13 4) 11

**18.** మన రాష్ట్ర జిల్లా పరిషత్‌లో గల అంగాలు ఎన్ని?

1) 4 2) 6 3) 8 4) 7

**19.** జిల్లా పరిషత్‌లో ఎన్ని స్థాయీ సంఘాలు ఉంటాయి?

1) 4 2) 6 3) 7 4) 8

**20.** 73వ రాజ్యాంగ సవరణ చట్టం ప్రకారం స్థానిక సంస్థలకు ఎన్ని అధికారాలను బదిలీ చేయాలి?

1) 18 2) 29 3) 15 4) 25

**21.** పంచాయతీ గణాంకాల హేతుబద్ధత కమిటీ ఎప్పుడు ఏర్పడింది?

1) 1960 2) 1965 3) 1971 4) 1991

**22.** పంచాయతీ వ్యవస్థ పునర్నిర్మాణం కోసం ఎల్.ఎం.సింఘ్వీ కమిటీని ఎప్పుడు ఏర్పాటు చేశారు?

1) 1983 2) 1986 3) 1989 4) 1992

**23.** 73వ రాజ్యాంగ సవరణ చట్టం ప్రకారం గ్రామసభ ఏర్పాటును తెలిపే అధికరణాన్ని గుర్తించండి?

1) 243 A 2) 243 K 3) 243 I 4) 243 J

**24.** ప్రతి రాష్ట్రానికి ఒక ఫైనాన్స్ కమిషన్ ఉండాలని తెలియజేస్తున్న అధికరణం ఏది?

1) 243 A 2) 243 K 3) 243 I 4) 243 J

**25.** రాష్ట్ర ఎన్నికల సంఘం గురించి తెలిపే అధికరణ ఏది?

1) 243 A 2) 243 K 3) 243 I 4) 243 J

**26.** 'లోకల్ గవర్నమెంట్ ఇన్ ఇండియా' రచయిత?

1) ఎ.పి. జైన్ 2) శ్వేతామిత్రా 3) రామిరెడ్డి 4) ఎస్.ఆర్. మహేశ్వరి

**27.** 73వ రాజ్యాంగ సవరణ తర్వాత ఆంధ్రప్రదేశ్‌లో మొదటిసారిగా పంచాయతీలకు ఎప్పుడు ఎన్నికలు జరిగాయి?

1) 1993 2) 1994 3) 1995 4) 1996

**28.** మండల పరిషత్‌లోని అంగాల సంఖ్య?

1) 4 2) 5 3) 6 4) 7

www.eenadupratibha.net

**29.** గ్రామ పంచాయతీ ఏర్పాటును తెలియజేసే ఆర్టికల్ ఏది?

1) ఆర్టికల్ 39 A
2) ఆర్టికల్ 40
3) ఆర్టికల్ 41
4) ఆర్టికల్ 42

**30.** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పట్వారీ – పటేల్, కరణం – మునసబు వ్యవస్థను ఎప్పుడు రద్దు చేసింది?

1) 1984
2) 1986
3) 1987
4) 1988

**31.** వ్యవసాయ అభివృద్ధి కోసం భూమి మీద చేపట్టే ఏ విధమైన సంస్కరణలైనా భూసంస్కరణలే అని నిర్వచించినవారు

1) ఐరాస
2) ప్రణాళికా సంఘం
3) యూఎన్‌డీపీ
4) ఏడీబీ

**32.** కిందివాటిలో సరైన జతను గుర్తించండి?

1) శాశ్వత శిస్తు నిర్ణయ పద్ధతి – 57% సేద్య భూమి
2) రైత్వారీ పద్ధతి – 38% సేద్య భూమి
3) మహల్వారీ పద్ధతి – 5% సేద్య భూమి
4) అన్నీ

**33.** శిస్తు నిర్ణయ పద్ధతులు, వాటిని ప్రవేశపెట్టిన గవర్నర్ జనరల్స్‌కు సంబంధించి సరైన జతను గుర్తించండి.

1) శాశ్వత శిస్తు నిర్ణయ పద్ధతి – కారన్ వాలీస్
2) మహల్వారీ పద్ధతి – విలియం బెంటింక్
3) రైత్వారీ పద్ధతి – థామస్ మన్రో, కెప్టెన్ రీడ్
4) అన్నీ సరైనవే

**34.** మన రాష్ట్రంలో కౌలు పరిమాణం ఎంతకు మించి ఉండకూడదని ప్రభుత్వం చట్టం చేసింది?

1) మాగాణి భూమి 25% – 30% మధ్య
2) మెట్ట భూమి 20% – 25% మధ్య
3) బంజరు భూమి 15% – 25% మధ్య
4) 1, 2

**35.** మన దేశంలో భూకమతాల గరిష్ఠ పరిమితిని అమలు చేసిన తొలి రాష్ట్రాన్ని గుర్తించండి,

1) పశ్చిమ్ బంగ
2) కేరళ
3) త్రిపుర
4) మహారాష్ట్ర

**36.** 'భూసంస్కరణలకు రాష్ట్రాలు అధికారికంగా అంగీకరించినా ఆచరణలో తిరస్కరించాయి' అన్న ప్రముఖుడు ఎవరు?

1) తెడెన్ జినెస్కీ
2) గున్నార్ మిర్డాల్
3) ఆచార్య వినోబాభావే
4) డాక్టర్ జయప్రకాశ్ నారాయణ

**37.** స్వాతంత్ర్యానంతరం PL – 480 కింద భారత్ ఏ దేశం నుంచి గోధుమలు దిగుమతి చేసుకునేది?

1) బ్రెజిల్
2) రష్యా
3) అమెరికా
4) ఫ్రాన్స్

**38.** రైతుల్లో నవ చైతన్యాన్ని కల్పించి జీవనాధార వ్యవసాయాన్ని పరిశ్రమగా మార్చే మార్పుల సమాహారమే....

1) హరిత విప్లవం
2) సాంద్ర వ్యవసాయ కార్యక్రమం
3) పోడు వ్యవసాయం
4) సహకార వ్యవసాయం

**39.** ఆహార ధాన్యాలను ప్రభుత్వం (FCI) సేకరించేటప్పుడు మిల్లర్లు తప్పనిసరిగా ప్రభుత్వానికి అమ్మదగిన ఆహార ధాన్యాలను ఏమని పిలుస్తారు?

1) బఫర్ స్టాక్ 2) లెవీ సేకరణ
3) సహకార ధాన్య సేకరణ 4) ఉత్పత్తుల సేకరణ విధానం

**40.** నాబార్డు ప్రధాన కార్యాలయం ఎక్కడ ఉంది?

1) ముంబయి 2) న్యూదిల్లీ 3) చెన్నై 4) కోల్‌కత

**41.** గ్రామీణ ప్రాంతాల్లో అవస్థాపన సౌకర్యాల కల్పనకు 'రూరల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ ఫండ్ (RIDF)ను ఎవరు ఏర్పాటు చేశారు?

1) ఆర్‌బీఐ 2) నాబార్డు
3) వ్యవసాయ మంత్రిత్వశాఖ 4) కేంద్ర ఆర్థిక మంత్రిత్వశాఖ

**42.** వ్యవసాయ వస్తువుల నాణ్యతను తెలిపే 'అగ్‌మార్క్' కేంద్రాలు మన రాష్ట్రంలో ఎక్కడ ఉన్నాయో గుర్తించండి?

1) గుంటూరు 2) సామర్లకోట
3) ప్రొద్దుటూరు 4) అన్నీ

**43.** ఆంధ్రప్రదేశ్‌లో మార్కెట్ల చట్టం (వ్యవసాయోత్పత్తి, పశు గణాలు) ఎప్పుడు రూపొందించారు?

1) 1966 2) 1973 3) 1979 4) 1988

**44.** రైతులు, వినియోగదారుల ప్రయోజనాలను కాపాడేందుకు మన రాష్ట్ర ప్రభుత్వం ఏ ఆర్థిక సంవత్సరంలో రైతు బజార్లను ప్రారంభించింది?

1) 1996 – 97 2) 1999 – 2000 3) 2002 – 03 4) 2005 – 06

**45.** ఉమ్మడి రాష్ట్రంలోని మొత్తం రైతు బజార్ల సంఖ్య

1) 218 2) 196 3) 157 4) 107

**46.** రైతు పండించిన పంటలో స్వయం వినియోగానికి, విత్తనాలకు పోగా మార్కెట్‌లో అమ్మకానికి సిద్ధంగా ఉన్న ఉత్పత్తిని ఏమంటారు?

1) కౌలు పరిమాణం 2) కౌలు విక్రయ పరిమాణం
3) విక్రయం కాగల మిగులు 4) మిగులు విలువ

**47.** కిందివాటిలో వ్యవసాయ మార్కెటింగ్ దశలను గుర్తించండి.

1) అసెంబ్లింగ్, గ్రేడింగ్ 2) ప్రామాణీకరణ, ప్రాసెసింగ్
3) పంపిణీ, ప్యాకింగ్ 4) అన్నీ

**48.** 2015 – 16 లెక్కల ప్రకారం ఆంధ్రప్రదేశ్ మొత్తం భూభాగం 162.76 లక్షల హెక్టార్లు కాగా నికర సేద్య భూమి ఎన్ని లక్షల హెక్టార్లు?

1) 36.63 2) 48.35 3) 62.35 4) 73.63

**49.** రాష్ట్రంలో అటవీ విస్తీర్ణం పరంగా పెద్ద జిల్లా ఏది?

1) కడప 2) ప్రకాశం 3) కర్నూలు 4) విశాఖ

**50.** రాష్ట్రంలో అల్ప అటవీ విస్తీర్ణం ఉన్న జిల్లా ఏది?

1) కృష్ణా 2) శ్రీకాకుళం 3) విశాఖ 4) ప్రకాశం

**51.** ఏ కమిటీ సిఫార్సుల మేరకు ప్రధాని ఇందిరా గాంధీ కాలంలో 'నాబార్డు'ను ఏర్పాటు చేశారు?

1) శివరామన్ కమిటీ 2) గోర్వాలా కమిటీ
3) నారిమన్ కమిటీ 4) సరయు కమిటీ

**52.** 1975, అక్టోబరు 2న ఏ కమిటీ సిఫారసుల మేరకు ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులను స్థాపించారు?

1) శివరామన్ కమిటీ 2) గోర్వాలా కమిటీ
3) నారిమన్ కమిటీ 4) సరయు కమిటీ

**53.** దేశంలో ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులు (ఆర్ఆర్‌బీలు) ఎక్కువగా ఉన్న జిల్లా ఏది?

1) కోట 2) అనంతపురం
3) షాబాద్ 4) గ్వాలియర్

**54.** గ్రామీణ బ్యాంకులో 50% మూలధనాన్ని భారత ప్రభుత్వం, 35% స్పాన్సర్డ్ బ్యాంకు, 15% రాష్ట్ర ప్రభుత్వాలు భరిస్తాయి. అయితే సప్తగిరి గ్రామీణ బ్యాంకుకు స్పాన్సర్డ్ బ్యాంకు ఏది?

1) ఆంధ్రా బ్యాంక్ 2) ఎస్‌బీఐ
3) పంజాబ్ నేషనల్ బ్యాంక్ 4) సిండికేట్ బ్యాంక్

**55.** ఏ కమిటీ సూచనల మేరకు 'లీడ్ బ్యాంక్ పథకం'ను ప్రవేశపెట్టారు?

1) నారిమన్ కమిషన్ 2) శివరామన్ కమిషన్
3) షరీఫ్ కమిషన్ 4) నాదకర్ణి కమిషన్

**56.** ఆంధ్రప్రదేశ్‌లో ఎక్కువ ప్రాథమిక వ్యవసాయ సహకార సంస్థలు ఏ జిల్లాలో ఉన్నాయి?

1) అనంతపురం 2) కృష్ణా 3) గుంటూరు 4) నెల్లూరు

**57.** 1956లో వ్యవసాయ పరపతి శాఖను ఏర్పాటు చేసినవారు ఎవరు?

1) కేంద్ర ఆర్థిక శాఖ 2) రాష్ట్ర ప్రభుత్వాలు
3) కేంద్ర బ్యాంకు 4) ఆసియా అభివృద్ధి బ్యాంకు

**58.** నాబార్డు ప్రారంభ మూలధనం ఎన్ని కోట్ల రూపాయలు?

1) 100 2) 300 3) 400 4) 500

**59.** 2015 సెప్టెంబరు నాటికి ఆంధ్రప్రదేశ్ అందించిన స్వల్పకాలిక పంట రుణాల మొత్తం (కోట్ల రూపాయల్లో) ఎంత?

1) 31,978 2) 8,279 3) 40,257 4) 36,457

**60.** రాష్ట్రంలో స్వల్పకాలిక రుణాలను అధికంగా జారీ చేసిన జిల్లాను గుర్తించండి.

1) పశ్చిమ గోదావరి 2) గుంటూరు 3) కృష్ణా 4) చిత్తూరు

**61.** 2015 – 2016 సంవత్సరంలో ఎన్ని లక్షల మంది రైతులకు పంట రుణమాఫీ జరిగింది?

1) 35.15 2) 28.76 3) 24.92 4) 22.16

**62.** రైతు పంట రుణమాఫీ కింద ఎక్కువ లబ్ధి పొందిన జిల్లా?

1) కృష్ణా 2) కర్నూలు 3) కడప 4) ప్రకాశం

**63.** 2014లో వ్యవసాయ ఉత్పత్తుల పెంపుదల కోసం రాష్ట్రీయ కృషి వికాస్ యోజన పథకాన్ని రూపొందించినవారు

1) కేంద్రం 2) రాష్ట్రం 3) స్థానిక సంస్థలు 4) ఐరాస

**64.** 1998లో కిసాన్ క్రెడిట్ కార్డు (KCC) పథకాన్ని మొదటిసారిగా ఎవరు రూపొందించారు?

1) కేంద్రం 2) ఆర్‌బీఐ 3) నాబార్డు 4) ఎస్‌బీఐ

**65.** ప్రపంచంలో విజయవంతమైన మొదటి సహకార సంఘాన్ని 1844లో ఏ దేశంలో ఏర్పాటు చేశారు?

1) ఫ్రాన్స్ 2) ఇంగ్లండ్ 3) అమెరికా 4) జర్మనీ

**66.** మన దేశంలో సహకార రంగంలో అత్యధిక కర్మాగారాలను ఏ విభాగంలో స్థాపించారు?

1) ఇనుము – ఉక్కు 2) పంచదార 3) జనుము 4) బొగ్గు

**67.** ఏపీలో 1918లో మొదటి సహకార సంఘాన్ని ఎక్కడ స్థాపించారు?

1) ఆకవీడు 2) గుండుగొలను 3) గుడ్లవల్లేరు 4) గుంటూరు

**68.** సహకార పతాకాన్ని ఏడు రంగులతో తయారుచేశారు. ఇందులో పసుపు రంగు దేనికి చిహ్నం?

1) శాంతి 2) స్నేహం

3) అంకితభావం 4) ఆత్మశుద్ధి

**69.** 1927లో టౌన్ షెండ్ కమిటీ సిఫార్సుల ఆధారంగా మద్రాస్ భూమి తనఖా బ్యాంకును ఎప్పుడు స్థాపించారు?

1) 1929 2) 1932 3) 1935 4) 1937

**70.** 17వ అధికరణ దేన్ని నిషేధిస్తుంది?

1) బాలకార్మిక వ్యవస్థ 2) పని దోపిడీ 3) అస్పృశ్యత 4) బానిస వ్యవస్థ

**71.** మన దేశంలో 'జాతీయ మహిళా కమిషన్' ఎప్పటి నుంచి అమల్లోకి వచ్చింది?

1) 1990 2) 1992 3) 1994 4) 1996

**72.** స్త్రీపురుషులకు సమాన పనికి సమాన వేతనం కల్పించే 'సమాన వేతనాల చట్టం' ఎప్పుడు రూపొందింది?

1) 1976 2) 1986 3) 1993 4) 1996

**73.** 14 సంవత్సరాల వయసు వచ్చేవరకు బాల బాలికలకు ఉచిత నిర్బంధ ప్రాథమిక విద్య ఏర్పాటు చేయాలని రాజ్యాంగంలోని ఏ ఆర్టికల్ తెలుపుతుంది?

1) 14 2) 24 3) 35 4) 45

**74.** 2011 జనాభా లెక్కల ప్రకారం మన దేశంలో స్త్రీల అక్షరాస్యత శాతం?

1) 73% 2) 65% 3) 82% 4) 56%

**75.** రాజ్యాంగంలోని 73వ సవరణను అనుసరించి ఏ నిబంధన ప్రకారం పంచాయతీ లేదా స్థానిక సంస్థల ఎన్నికల్లో 1/3వ వంతు సీట్లను మహిళలకు కేటాయించాలి?

1) 243 (3) 2) 243 (K) 3) 243 (I) 4) 244 (3)

**76.** ఉపాధి రంగంలో పురుషులు 51.56% ఉండగా స్త్రీల శాతం ఎంత?

1) 22.73% 2) 33.73% 3) 44.73% 4) 55.73%

**77.** ఆంధ్రప్రదేశ్ మహిళా కమిషన్ చట్టాన్ని ఎప్పుడు చేశారు?

1) 1992 2) 1994 3) 1996 4) 1998

**78.** ఏ సంవత్సరాన్ని 'అంతర్జాతీయ మహిళా సంవత్సరం'గా ప్రకటించారు?

1) 1956 2) 1965 3) 1975 4) 1986

**79.** గ్రామీణ మహిళల్లో పొదుపు అలవాటును పెంచి వారు సామాజికంగా, ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి ఏపీలో DWCRA పథకాన్ని ఎప్పుడు ప్రారంభించారు?

1) 1980 – 81 2) 1982 – 83 3) 1994 – 95 4) 1996 – 97

**80.** ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎన్ని లక్షల మహిళా స్వయం సహాయక సంఘాలు ఉన్నాయి?

1) 4.57 2) 3.67 3) 5.75 4) 4.95

**81.** దేశం మొత్తం మీద డ్వాక్రా సంఘాలు ఎక్కువగా ఉన్న రాష్ట్రాన్ని గుర్తించండి.

1) ఆంధ్రప్రదేశ్ 2) ఉత్తర్‌ప్రదేశ్

3) బిహార్ 4) మహారాష్ట్ర

**82.** ఆంధ్రప్రదేశ్‌లోని డ్వాక్రా సంఘాలు ఇప్పటివరకు ఎన్ని కోట్ల రూపాయల మూల నిధిని సేకరించాయి?

1) 1507.89 2) 1107.89 3) 1124.06 4) 1428.89

**83.** వెనుకబడిన తరగతుల్లో ప్రతిభావంతులైన విద్యార్థులను గుర్తించి వారిని పోటీ పరీక్షలకు తయారుచేసేందుకు బి.సి. సంక్షేమ శాఖ 'మెరుగు' అనే పథకాన్ని ఎప్పుడు ప్రారంభించింది?

1) 1996 2) 2000 3) 2003 4) 2005

**84.** మహిళల అమర్యాద నిరోధ చట్టాన్ని ఎప్పుడు చేశారు?

1) 1980 2) 1983 3) 1986 4) 1992

**85.** గృహ హింసా చట్టం ఎప్పటి నుంచి అమల్లోకి వచ్చింది?

1) 2004 2) 2005 3) 2006 4) 2008

**86.** కుటుంబ సమస్యలతో బాధపడుతున్న స్త్రీల మానసిక పరిస్థితిని మెరుగుపరిచేందుకు 'కుటుంబ కౌన్సెలింగ్ కేంద్రాల'ను ఎప్పుడు స్థాపించారు?

1) 1984 2) 1986 3) 1988 4) 1991

**87.** చౌక ధరల దుకాణం ద్వారా 'ఏ ప్రాంతంలో పండిన బియ్యం అదే ప్రాంతంలో' రూ.1 కే కిలో బియ్యాన్ని సరఫరా చేయడానికి ఉద్దేశించిన పథకం ఏది?

1) మీ రేషన్ – మీ కోసం 2) ఆహార భద్రత

3) మన బియ్యం 4) అందరికీ భోజనం

**88.** 'బడి పిలుస్తోంది' కార్యక్రమానికి సంబంధించి సరైంది?

1) పాఠశాలల్లో విద్యార్థుల నమోదు సంఖ్యను పెంచడం

2) 6 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరిని బడిలో చేర్పించడం

3) పాఠశాలల్లో సరైన మౌలిక సదుపాయాలు కల్పించడం

4) అన్నీ

**89.** కిందివాటిలో 'రైతుబంధు' పథకానికి సంబంధించిన సరైంది ఏది?

1) అత్యవసర సమయంలో రైతులు తమ ఉత్పత్తులను వ్యవసాయ మార్కెట్ కమిటీ వద్ద తాకట్టు పెట్టి రుణం తీసుకోవచ్చు.

2) 180 రోజుల వరకు వడ్డీ చెల్లించాల్సిన పని లేదు.

3) 180 నుంచి 270 రోజుల వరకు 12% వార్షిక వడ్డీ చెల్లించాలి.

4) అన్నీ

**90.** రాష్ట్రంలో నిరుపేద భక్తులకు ప్రముఖ ఆలయాలను సందర్శించే అవకాశం కల్పించేందుకు ఉద్దేశించిన పథకాన్ని గుర్తించండి.

1) తీర్థయాత్ర 2) శీఘ్ర దర్శనం 3) మహాదర్శనం 4) దివ్యదర్శనం

**91.** ఎలక్ట్రానిక్ పాయింట్ ఆఫ్ సేల్ (ఈ - పోస్)ను ఎప్పుడు ప్రారంభించారు?

1) 2015, ఏప్రిల్ 1 2) 2015, జూన్ 10

3) 2015, ఆగస్టు 22 4) 2015, సెప్టెంబరు 5

**92.** ఈ ప్రగతి విజన్ డాక్యుమెంట్‌ను ఎప్పుడు విడుదల చేశారు?

1) 2015, జనవరి 26 2) 2015, ఏప్రిల్ 1

3) 2015, అక్టోబరు 2 4) 2015, అక్టోబరు 31

**93.** కార్పొరేట్ విద్యా సంస్థలకు దీటుగా విద్యను అందించేలా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దే ఉద్దేశంతో ప్రారంభించిన పథకం

1) విద్యోన్నతి 2) విద్యాంజలి 3) విద్యా కుసుమాలు 4) విద్యా విషయాలు

**94.** ఫైబర్ గ్రిడ్ ప్రాజెక్టుకు సంబంధించి కిందివాటిలో సరైంది ఏది?

1) నెలకు రూ.150 కే కేబుల్, టెలిఫోన్, ఇంటర్నెట్ సేవలను అందిస్తారు.

2) రాష్ట్రంలోని 1.3 కోట్ల గృహాలకు ఈ సౌకర్యం కల్పిస్తారు.

3) మొదటి దశ 2016, మార్చి 17న ప్రారంభించారు.

4) అన్నీ

**95.** 'ఎన్‌టీఆర్ భరోసా' పథకం ఎప్పటి నుంచి అమల్లోకి వచ్చింది?

1) 2014, అక్టోబరు 2 2) 2014, అక్టోబరు 15

3) 2014, అక్టోబరు 31 4) 2014, నవంబరు 1

**96.** 2014, జూన్ 8న ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడు తొలి సంతకం ఏ బిల్లుపై చేశారు?

1) అక్రమ బెల్టు షాపుల రద్దు 2) రైతు రుణ ఉపశమన పథకం

3) వ్యవసాయానికి నాణ్యమైన 9 గంటల విద్యుత్ 4) కాపు కార్పొరేషన్ ఏర్పాటు

**97.** నిరుద్యోగ ఎస్సీ యువతకు నైపుణ్యాభివృద్ధిలో శిక్షణ అందించే కార్యక్రమాన్ని గుర్తించండి?

1) ఎన్టీఆర్ చేయూత 2) అంబేడ్కర్ ఆశయాలు

3) చంద్రన్న చేయూత 4) మేల్కొలుపుదాం

**98.** దేశంలోనే తొలిసారిగా రాష్ట్రంలో 'షి ఆటో' పథకాన్ని ఎప్పుడు ప్రవేశపెట్టారు?

1) 2014, డిసెంబరు 4 2) 2014, నవంబరు 14

3) 2014, అక్టోబరు 2 4) 2015, సెప్టెంబరు 15

**99.** రాష్ట్రవ్యాప్తంగా ఏర్పాటు చేసిన 150 జనరిక్ మందుల షాపులను మహిళలకు ఎప్పటి నుంచి అప్పగిస్తున్నట్లు ముఖ్యమంత్రి ప్రకటించారు?

1) 2014, డిసెంబరు 4 2) 2014, నవంబరు 14

3) 2014, అక్టోబరు 2 4) 2015, సెప్టెంబరు 15

**100.** 'ఆంధ్రప్రదేశ్ అర్బన్ గ్రీనింగ్ అండ్ బ్యూటిఫికేషన్ కార్పొరేషన్' ఏ లక్ష్యం కోసం ఏర్పడింది?

1) హరితాంధ్రప్రదేశ్ 2) స్వచ్ఛాంధ్రప్రదేశ్ 3) స్వర్ణాంధ్రప్రదేశ్ 4) పైవన్నీ

www.eenadupratibha.net

**101.** ప్రధానమంత్రి జన్ ధన్ యోజన పథకం ఎప్పుడు ప్రారంభమైంది?

1) 2014, ఆగస్టు 28
2) 2015, ఆగస్టు 28
3) 2014, అక్టోబరు 31
4) 2015, అక్టోబరు 31

**102.** పొదుపు ఖాతాలను ప్రోత్సహించడం, దేశంలో ప్రతి ఒక్కరికి బ్యాంకు ఖాతా సౌకర్యం కల్పించే పథకం 'జన్‌ధన్ యోజన' ప్రారంభమైన మొదటి రోజున ఎన్ని కోట్ల బ్యాంకు ఖాతాలను తెరిచారు?

1) కోటి
2) 1.5 కోట్లు
3) 1.75 కోట్లు
4) 2 కోట్లు

**103.** పెట్టుబడులను మన దేశంలో ఆకర్షించడం, కంపెనీలు తమ వస్తు ఉత్పత్తులను ఇక్కడే ఉత్పత్తి చేయడం లక్ష్యంగా 'మేకిన్ ఇండియా'ను ఎప్పుడు ప్రారంభించారు?

1) 2014, మే 26
2) 2014, ఆగస్టు 14
3) 2014, సెప్టెంబరు 25
4) 2014, నవంబరు 20

**104.** 2018 నాటికి ప్రభుత్వ సేవలన్నింటినీ ఎలక్ట్రానిక్ విధానంలో అనుసంధానించడం ఏ పథకం ప్రత్యేకత?

1) మేకిన్ ఇండియా
2) స్కిల్ ఇండియా
3) ప్రధానమంత్రి కృషి సించాయి యోజన
4) డిజిటల్ ఇండియా

**105.** యువతలో నైపుణ్యాన్ని పెంచి ఉపాధి కల్పించడం, పేదరిక నిర్మూలన, పారిశ్రామిక నైపుణ్యాన్ని పెంచడం ఏ పథకం ముఖ్య ఉద్దేశం?

1) మేకిన్ ఇండియా
2) స్కిల్ ఇండియా
3) ప్రధానమంత్రి కృషి సించాయి యోజన
4) డిజిటల్ ఇండియా

**106.** 50 నుంచి 80 లక్షల మందికి ఉపాధి కల్పించడం, అద్భుత స్థాయిలో ఉన్న యువశక్తిని వినియోగించడం, ఆర్థిక వ్యవస్థను తిరిగి గాడిలో పెట్టడం ఏ పథకం ముఖ్య ఉద్దేశం?

1) మేకిన్ ఇండియా
2) స్కిల్ ఇండియా
3) ప్రధానమంత్రి కృషి సించాయి యోజన
4) డిజిటల్ ఇండియా

**107.** దేశవ్యాప్తంగా పరిసరాల్ని పరిశుభ్రంగా ఉంచే పనిలో దేశ ప్రజలను భాగస్వాములను చేసే 'స్వచ్ఛ భారత్' ఏ సంవత్సరం వరకు అమలు చేయాలని నిర్ణయించారు?

1) 2014, అక్టోబరు 2
2) 2016, అక్టోబరు 2
3) 2018, అక్టోబరు 2
4) 2019, అక్టోబరు 2

**108.** స్వచ్ఛ భారత్ పథకానికి సంబంధించి సరైన వాక్యాన్ని గుర్తించండి.

1) 2014, అక్టోబరు 2న 12వ ప్రణాళికా కాలంలో ప్రారంభించారు.
2) ఇప్పటివరకు 2.07 కోట్ల మరుగుదొడ్లు నిర్మించారు.
3) 14 జిల్లాలు, 190 బ్లాకులు, 23 వేల పంచాయతీలు, 56 వేల గ్రామాలు బహిరంగ విసర్జనకు స్వస్తి పలికాయి.
4) అన్నీ

**109.** ఏ పథకం కింద చిరు వ్యాపారులకు రుణ సదుపాయం; అతివృష్టి, అనావృష్టి సమయాల్లో రైతులకు పరపతి సౌకర్యం కల్పిస్తారు?

1) ముద్రా బ్యాంకు
2) పీఎం సురక్షా బీమా యోజన
3) పీఎం జీవన జ్యోతి బీమా యోజన
4) పీఎం కృషి సించాయి యోజన

www.eenadupratibha.net

**110.** పేదలకు తక్కువ ప్రీమియంతో ప్రమాద బీమా కల్పించే పథకం ఏది?

1) ముద్రా బ్యాంకు
2) పీఎం సురక్షా బీమా యోజన
3) పీఎం జీవన జ్యోతి బీమా యోజన
4) పీఎం కృషి సించాయి యోజన

**111.** నీటి పారుదల సౌకర్యాలను అభివృద్ధి చేయడానికి 12వ ప్రణాళికా కాలంలో కేంద్రం ప్రవేశపెట్టిన పథకమేది?

1) ముద్రా బ్యాంకు
2) పీఎం సురక్షా బీమా యోజన
3) పీఎం జీవన జ్యోతి బీమా యోజన
4) పీఎం కృషి సించాయి యోజన

**112.** తక్కువ నీటితో ఎక్కువ ఆయకట్టును సాగులోకి తెచ్చేందుకు ఉద్దేశించిన పథకం ఏది?

1) హర్ ఖేత్ పానీ పథకం
2) పీఎం కృషి సించాయి యోజన
3) భూమి హీన్ కిసాన్ పథకం
4) పరంపరాగత్ కృషి వికాస్ యోజన

**113.** కేంద్రం గ్రామీణ అవస్థాపనాల కిందకి నీటి పారుదల సౌకర్యాలు, గ్రామీణ రహదారులు, వంతెనలు మొదలైనవి కేటాయిస్తూ గ్రామీణ అవస్థాపన అభివృద్ధి నిధి (RIDF) ని ఎప్పుడు ప్రారంభించారు?

1) 1–4–2016
2) 1–4–2008
3) 1–4–2001
4) 1–4–1995

**114.** ప్రధానమంత్రి ఆవాస్ యోజన ముఖ్య ఉద్దేశం 2022 నాటికి అందరికీ ఇళ్లు నిర్మించడం. అయితే ఈ పథకాన్ని ఎప్పుడు ప్రారంభించారు?

1) 25–06–2014
2) 25–06–2015
3) 25–06–2016
4) 25–05–2017

**115.** 2016లో ప్రారంభించిన 'ఫసల్ బీమా యోజన' ముఖ్య ఉద్దేశం?

1) రైతులకు బీమా సౌకర్యం
2) కార్మికుల బీమా
3) కౌలు రైతుల బీమా పథకం
4) అసంఘటిత రంగంలోని వారికి బీమా

**116.** రైతులకు పశువుల ద్వారా అదనపు ఆదాయాన్ని సమకూర్చే ఉద్దేశంతో 'పశుధన్ సంజీవని' పథకాన్ని ఏ ఆర్థిక సంవత్సరంలో ప్రారంభించారు?

1) 2016 – 17
2) 2015 – 16
3) 2014 – 15
4) ఏదీకాదు

**117.** 'నకుల్ స్వాస్థ్య పత్ర' ముఖ్య ఉద్దేశం ఏది?

1) రైతులకు క్రెడిట్ కార్డులు జారీ చేయడం
2) పశువులకు ఇన్సూరెన్స్ కార్డులు జారీ చేయడం
3) కార్మికులకు ఆరోగ్య కార్డులు జారీ చేయడం
4) పశువులకు ఆరోగ్య కార్డులు జారీ చేయడం

**118.** వచ్చే మూడేళ్లలో 5 లక్షల ఎకరాల్లో సేంద్రియ సాగుకు ప్రోత్సాహం ఇచ్చే పథకాన్ని గుర్తించండి.

1) పీఎం కౌశల్ వికాస్ యోజన
2) భూమిపుత్ర కిసాన్ యోజన
3) పరంపరాగత్ కృషి వికాస్ యోజన
4) స్వాస్థ్య వికాస్ యోజన

**119.** 'శ్యాంప్రసాద్ ముఖర్జీ జాతీయ రూర్బన్ మిషన్ (గ్రామీణ ప్రాంతాలను బలోపేతం చేయడం, పట్టణ ప్రాంతాలపై భారాన్ని తగ్గించడం) ఎప్పుడు ప్రారంభమైంది?

1) 2016, ఫిబ్రవరి 10
2) 2016, ఏప్రిల్ 1
3) 2016, జూన్ 18
4) 2016, ఆగస్టు 14

**120.** ఎలాంటి విద్యార్హత లేని ముస్లిం యువతకు వృత్తి నైపుణ్యంతో కూడిన విద్యను అందించేందుకు కేంద్రం రూ.650 కోట్లతో ప్రారంభించిన పథకం ఏది?

1) దుకాన్ – మకాన్
2) నయీమంజిల్
3) ఉస్తాద్ మంజిల్
4) సంసద్ యోజన

**121.** పశుసంపదను వృద్ధి చేసేందుకు కేంద్రం ప్రారంభించిన పథకం ఏది?

1) పశుధన్ సంజీవని 2) పశుబంధ్ కళ్యాణ్ యోజన

3) ఈ-పశుధన్ హాత్ 4) అన్నీ

**122.** 'గ్రామ ఉదయ్ సే, భారత్ ఉదయ్ అభియాన్' ఎప్పుడు ప్రారంభమైంది?

1) 2014 2) 2015 3) 2016 4) 2017

**123.** సంసద్ ఆదర్శ గ్రామ యోజన పథకం ముఖ్య ఉద్దేశం?

1) పార్లమెంట్ సభ్యులు సంవత్సరానికి ఒక్కో గ్రామాన్ని తీసుకుని ఆదర్శ గ్రామంగా అభివృద్ధి చేయడం

2) గ్రామాల్లో పంచాయతీ వ్యవస్థను బలోపేతం చేసి సామాజిక సామరస్యాన్ని పెంచడం

3) గ్రామీణ ప్రాంతాలను అర్బన్ ప్రాంతాల్లా అభివృద్ధి చేయడం

4) అన్నీ

**124.** కేంద్రం 2015-16 ఆర్థిక సంవత్సరంలో సంప్రదాయ కళలు, నైపుణ్య అభివృద్ధి పథకాన్ని ఏ పేరుతో ప్రారంభించింది?

1) నయీ మంజిల్ 2) ఉస్తాద్ 3) స్వర్ణభారత్ 4) హృదయ్

**125.** 'ప్రధానమంత్రి గ్రామ సడక్ యోజన' పథకాన్ని ప్రారంభించిన ప్రధానమంత్రిని గుర్తించండి?

1) నరేంద్ర మోదీ 2) మన్మోహన్‌సింగ్ 3) వాజ్‌పేయి 4) పి.వి.నరసింహారావు

**126.** గ్రామ పంచాయతీ ఆదాయ వనరులను ఎన్ని రకాలుగా వర్గీకరించవచ్చో (స్థూలంగా) గుర్తించండి?

1) 4 2) 6 3) 8 4) 3

**127.** గ్రామ పంచాయతీకి వచ్చే వనరులను గుర్తించండి.

1) ప్రభుత్వ గ్రాంటులు 2) కేటాయించే వనరులు

3) విరాళాలు కోరబడని ధరావత్తులు 4) అన్నీ

**128.** గ్రామ పంచాయతీలు తప్పనిసరిగా విధించే పన్నులు?

1) ఇంటి పన్ను 2) ప్రకటనలపై పన్ను

3) నీటి పన్ను, కాటా పన్ను 4) అన్నీ

**129.** రాష్ట్ర ప్రభుత్వానికి చెందిన భవనాలు మొదలైన వాటిపై గ్రామ పంచాయతీలు ఇంటి పన్నులు .....

1) విధించరాదు 2) విధించవచ్చు

3) తప్పనిసరిగా విధించాలి 4) చెప్పలేం

**130.** కేంద్ర ప్రభుత్వం స్థాపించిన కంపెనీల ఆస్తులపై గ్రామ పంచాయతీలు ఇంటి పన్ను విధించవచ్చని ఎవరు నిర్ణయించారు?

1) రాష్ట్ర ప్రభుత్వం 2) పార్లమెంటు 3) సుప్రీంకోర్టు 4) ఏపీ హైకోర్టు

**131.** గ్రామ పంచాయతీల పన్ను విధింపు నుంచి వేటిని మినహాయిస్తారు?

1) గ్రంథాలయాలు 2) అనాథ, వృద్ధ శరణాలయాలు

3) దేవాలయాలు, అద్దె వసూలు చేయని సత్రాలు 4) అన్నీ

**132.** గ్రామ పంచాయతీకి పన్నునే కాకుండా రుసుములు, సుంకాలు విధించే, వసూలు చేసే అధికారం కల్పించిన చట్టం

1) ఏపీ గ్రామ పంచాయతీ చట్టం – 1994 2) పార్లమెంటు చట్టం – 1990

3) స్థానిక సంస్థల చట్టం – 2004 4) అన్నీ

**133.** గ్రామ పంచాయతీ సర్పంచ్ ఎన్ని సంవత్సరాలకు ఎన్నికవుతారు?

1) 5 2) 4 3) 3 4) కాలపరిమితి లేదు

**134.** గ్రామంలోని దేవాలయాలు, పండగలు, ఉత్సవాలు మొదలైనవాటిని గ్రామ పంచాయతీ నిర్వహిస్తే వాటి నుంచి వచ్చే ఆదాయం ఎంత శాతం గ్రామ పంచాయతీకి చెందుతుంది?

1) 100% 2) 75% 3) 50% 4) 37.5%

**135.** దేవాలయాలు, పండగలు, ఉత్సవాలు మొదలైనవాటిని జిల్లా పరిషత్ నిర్వహిస్తే వచ్చే ఆదాయంలో ఎంత శాతం గ్రామ పంచాయతీకి జమ చేయాలి?

1) 100% 2) 75% 3) 50% 4) 37.5%

**136.** ఆదాయం పొందడానికి సాంవత్సరిక ప్రాతిపదికపై పంచాయతీలు వేటిని వేలం వేయవచ్చు?

1) వారం, రోజువారీ సంతలు 2) పశువుల సంత, రేవుల వేలం

3) చేపల చెరువుల వేలం 4) అన్నీ

**137.** పోరంబోకు స్థలాల్లో ఉన్న భవనాలపై అద్దెలు, అలాంటి స్థలాల్లో ఉండే వృక్షాల ఫలసాయం ఎవరికి చెందుతుంది?

1) పంచాయతీకి 2) మండలానికి 3) జిల్లాకు 4) ఏదీకాదు

**138.** రాష్ట్ర ప్రభుత్వం వసూలు చేసే వృత్తి పన్ను, గ్రామీణ ప్రాంతాల్లో వసూలైన వాటిలో దాదాపు ఎంత శాతం పంచాయతీలకు కేటాయిస్తారు?

1) 100% 2) 90% 3) 75% 4) 50%

**139.** ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ చట్టం – 1994 కింద తప్పనిసరిగా చేయాల్సిన ఇతర వ్యయాలను గుర్తించండి.

1) మంచి నీటి నిర్వహణ 2) అంటువ్యాధుల నివారణ నిర్వహణ

3) వీధి దీపాల నిర్వహణ, పారిశుద్ధ్య నిర్వహణ 4) అన్నీ

**140.** వ్యాపార వ్యవహారాలను, వాటి స్వభావం ఆధారంగా వివిధ పుస్తకాలుగా విభజించడాన్ని ఏమంటారు?

1) చిట్టా 2) ఆవర్జా 3) సహాయక చిట్టాలు 4) ఈ ఫైలింగ్

**141.** అరువు కొనుగోలు గురించి మాత్రమే చెప్పే పుస్తకం?

1) కొనుగోలు చిట్టా 2) అమ్మకం చిట్టా

3) అమ్మకాల వాపసు చిట్టా 4) సహాయక చిట్టా

**142.** సహాయక చిట్టాలు ఎన్ని రకాలు?

1) 6 2) 8 3) 4 4) 5

**143.** డెబిట్ నోట్ కింది ఏ చిట్టాలో ఉంటుంది?

1) అమ్మకాలు, వాపసుల చిట్టా 2) కొనుగోలు చిట్టా

3) కొనుగోలు, వాపసుల చిట్టా 4) అమ్మకాల చిట్టా

**144.** ఖాతా నిర్వహణ లేదా బుక్ కీపింగ్‌లో నమోదు అంటే?

1) వ్యవహారాలను చిట్టా నుంచి ఆవర్జాలో రాయడం

2) చిట్టాలో వ్యవహారాలను నమోదు చేయడం

3) క్రెడిట్ ఖాతాలను నమోదు చేయడం

4) అన్నీ

**145.** బుక్ కీపింగ్ ప్రధాన ఉద్దేశం ఏది?

1) వ్యాపార వ్యవహారాలను నమోదు చేయడం
2) దత్తాంశాన్ని విశ్లేషించడం, వివరించడం
3) ఆర్థిక నివేదికలకు సహకరించడం
4) 1, 3

**146.** ఆర్థిక అకౌంటింగ్ దేనిలో భాగం?

1) బుక్ కీపింగ్
2) అకౌంటింగ్
3) వ్యాపార వ్యవహారం
4) అన్నీ

**147.** సంస్థ స్థిర ఆస్తులను అమ్మినప్పుడు?

1) స్థిర ఆస్తులు తగ్గుతాయి
2) అప్పులు పెరుగుతాయి
3) స్థిర ఆస్తులు పెరగవచ్చు
4) మొత్తం ఆస్తుల్లో ఎలాంటి మార్పు ఉండదు

**148.** కిందివాటిలో ద్వంద్వ అంశాల భావన కానిది ఏది? (Dual aspect concept)

1) ఒక ఆస్తిలో పెరుగుదల, మరో ఆస్తిలో తగ్గుదల
2) ఆస్తులు, అప్పులు రెండింటిలో పెరుగుదల
3) ఒక ఆస్తిలో తగ్గుదల, మరో దానిలో తగ్గుదల
4) ఒక ఆస్తిలో, మూలధనంలో కూడా పెరుగుదల

**149.** ఒంటి పద్దు విధానంలో ఇది తయారు చేయడం వీలుపడదు?

1) వసూళ్లు, చెల్లింపుల ఖాతా
2) అంకణా
3) ఆస్తి, అప్పుల పట్టీ
4) అమ్మకాల నివేదిక

**150.** ఆదాయ, వ్యయాల ఖాతాలో ఏమి ఉంటాయి?

1) రెవెన్యూ అంశాలు
2) మూలధన అంశాలు
3) మూలధన, రెవెన్యూ అంశాలు
4) ఏదీకాదు

## ANSWERS

1-2; 2-4; 3-4; 4-2; 5-1; 6-2; 7-3; 8-1; 9-2; 10-3; 11-1; 12-4; 13-2; 14-1; 15-4; 16-1; 17-3; 18-2; 19-3; 20-2; 21-1; 22-2; 23-1; 24-3; 25-2; 26-4; 27-3; 28-1; 29-2; 30-1; 31-2; 32-4; 33-4; 34-4; 35-2; 36-1; 37-3; 38-1; 39-2; 40-1; 41-2; 42-4; 43-1; 44-2; 45-4; 46-3; 47-4; 48-3; 49-1; 50-2; 51-1; 52-4; 53-2; 54-1; 55-1; 56-2; 57-3; 58-4; 59-1; 60-2; 61-1; 62-3; 63-1; 64-3; 65-2; 66-2; 67-3; 68-1; 69-1; 70-3; 71-2; 72-1; 73-4; 74-2; 75-1; 76-1; 77-4; 78-3; 79-2; 80-1; 81-1; 82-1; 83-2; 84-3; 85-3; 86-1; 87-3; 88-4; 89-4; 90-4; 91-1; 92-3; 93-2; 94-4; 95-1; 96-2; 97-3; 98-1; 99-4; 100-2; 101-1; 102-2; 103-3; 104-4; 105-2; 106-2; 107-4; 108-4; 109-1; 110-2; 111-4; 112-1; 113-4; 114-2; 115-1; 116-1; 117-4; 118-3; 119-1; 120-2; 121-3; 122-3; 123-1; 124-2; 125-3; 126-1; 127-4; 128-4; 129-3; 130-4; 131-4; 132-1; 133-1; 134-1; 135-4; 136-4; 137-1; 138-2; 139-4; 140-3; 141-1; 142-2; 143-3; 144-1; 145-4; 146-2; 147-4; 148-1; 149-4; 150-1.

**(ఈ నమూనా ప్రశ్నపత్రాన్ని తిరుపతిలోని శ్రీప్రజ్ఞ కాంపిటీటివ్ స్టడీ సర్కిల్ నిపుణుల బృందం రూపొందించింది.)**